# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం...



**రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...**
**జగిత్యాల నియోజకవర్గంలో 1 లక్ష క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేశాం...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ బీర్ పూర్ తుంగురు గ్రామంలో మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ కేంద్రంలో వసతి సదుపాయాల పై రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మొక్కజొన్న కొనుగోలు పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో వేగంగా ధాన్యం కొనుగోలు జగిత్యాల నియోజకవర్గంలో ఒక లక్ష క్వింటాళ్ల మక్కలు కొనుగోలు జరిగిందని 2641 మంది రైతుల వద్ద నుండి 26 కోట్ల 9 లక్షల విలువైన మక్కలు కొనుగోలు చేశామని కేంద్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎఫ్ సి ఐ మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం మక్కలకు మద్దతు దులుపుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో మక్కలు కొనుగోలు చేయడంతో వేల కోట్ల నష్టాల్లో ఉందన్నారు నేటి ప్రపంచీకరణ సమాజంలో ఏక్కడ మక్కలు తక్కువ ధర ఉంటే అక్కడే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్టుగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఐ ద్వారా రైతుల వద్ద నుండి మక్కలు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్రం జీఎస్టి రూపంలో కేంద్రానికి పన్నులు కడితే అందులో 40 శాతం మాత్రమే రాష్ట్రానికి నిధులు మంజూరు చేస్తుందని లక్ష్మీపూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి ఉప సర్పంచ్ సత్తిరెడ్డి సర్పంచులు హరీష్ రాజ్ గోపాల్ పాక్స్ చైర్మన్ నవీన్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి చెరుకు జాన్ గర్వందుల గంగన్న మాజీ ఆత్మ చైర్మెన్ ఏలేటి రాజిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురిపాటి రాజి రెడ్డి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాపు రెడ్డి ఏనుగు గంగారెడ్డి గడ్డం గోపాల్ రెడ్డి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్లాక్ బెల్ట్ సాధించిన 8 మంది విద్యార్థులు కరాటే కోచ్ అల్లే రమేష్ శిక్షణకు ప్రశంసలు...



**కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి)** తేదీ 17 మే 2026 కరీంనగర్ లో నిర్వహించిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో కోరుట్ల పట్టణానికి చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ కు చెందిన 8 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించారు ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచిన కరాటే కోచ్ అల్లే రమేష్ ను విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు గత కొన్ని సంవత్సరాలుగా కరాటే రంగంలో విశేష అనుభవం కలిగిన అల్లే రమేష్ విద్యార్థులకు కేవలం మార్షల్ ఆర్ట్స్ శిక్షణ మాత్రమే కాకుండా క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం మానసిక దృఢత్వం వంటి విలువలను కూడా బోధిస్తూ ఎంతో మంది యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు ఆయన శిక్షణలో అనేక మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ విజయాలు సాధిస్తున్నారు కఠిన సాధనతో పాటు విద్యార్థుల్లో ధైర్యం ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడం ఆయన ప్రత్యేకతగా గుర్తింపు పొందిందిబ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించిన వారుఅల్లే రష్మిత ఇల్లెందుల మధురిమ మండుల జాహ్నవి కట్కం జ్యోత్స్న కొండోజి విశ్వనాథం జగ్గాల షణ్ముఖ్ వరుణ్ గోడికె రిషికేశ్ సంకు విజేతలు తమ సర్టిఫికెట్లను బ్లాక్ బెల్ట్ లను తెలంగాణ చీఫ్ కె వసంత్ కుమార్ చేతుల మీదుగా స్వీకరించారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు కోచ్ అల్లే రమేష్ సేవలను ప్రశంసిస్తూ ఆయన శిక్షణలో మరింత మంది జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవ్వాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్లు పుల్లూరి శ్రీనివాస్ హేమంత్ కిషోర్ లు పాల్గొన్నారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించి కోచ్ అల్లే రమేష్ ను అభినందించారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...



**రైస్ మిల్లుల వద్ద ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి...**
**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**

కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) సోమవారం కోరుట్ల మండలం అయిలపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం రాజ రాజేశ్వర రైస్ మిల్లు కథలాపూర్ మండలం దూలూరు బొమ్మెన తాండ్రియాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు అలాగే ట్రక్ షీట్ నమోదు ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డిటి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...



**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలి...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
**ఆరోగ్యకరమైన జీవన విధానానికి వ్యాయామం చేయడం అవసరం...**
**జిల్లా స్థానిక సంస్థల ఆదన కలెక్టర్ బి రాజా గౌడ్**
**జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే మారథాన్ ను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ తో కలిసి ప్రారంభించారు జగిత్యాల పట్టణ స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ మారథాన్ లో యువత విద్యార్థులు క్రీడాకారులు అధికారులు ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతలో ఆరోగ్య చైతన్యం క్రమశిక్షణ క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ప్రతి రోజు యోగ సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి మనిషి జీవితంలో యోగ వాకింగ్ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని నేటి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ముఖ్యమంత్రి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించారు గ్రామీణ నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో క్రీడల క్రీడా మైదానాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానానికి వ్యాయామం క్రీడలు అవసరమని పేర్కొన్నారు యువత శారీరక దృఢత్వంతో పాటు సామాజిక బాధ్యత కూడా కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రవి కుమార్ మున్సిపల్ కమిషనర్ వివిధ శాఖల అధికారులు కోచ్ లు క్రీడాకారులు యువజన సంఘాల ప్రతినిధులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఓడీఎఫ్ ఉద్యోగి విరమణ కార్యక్రమంలో నెలిగ వీరేశం ప్రమీలకు ఘన సన్మానం



**సంగారెడ్డి వుదయం**
ఓడీఎఫ్ ఉద్యోగి విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నె లిగ వీరేశం ప్రమీలను వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఉద్యోగ జీవితంలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సమాజ ప్రతినిధులు, వి రేశం తన విధుల్లో నిబద్ధతతో వీర శైవ సమాజంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఆయన పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, బసవ భవన్ చైర్మన్ మధుశేఖర్, జిల్లా మహిళా సభ్యురాలు అరుణ, అందోల్ తాలూకా అధ్యక్షుడు అశోక్, సదాశివపేట మండల అధ్యక్షుడు పట్లోళ్ల నాగేశ్వర్, సమాజ సభ్యులు ప్రశాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొని వీరేష్ ప్రమీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.**
**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్ర శిక్ష, ALIMCO ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలు, వీల్ చైర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మల జగ్గారెడ్డి, ఆత్మస్థైర్యం మరియు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన అనేక మంది దివ్యాంగులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు.ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనితా సంతోష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు సంగీతా మహేష్, యశోద, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం వల్ల ఆరోగ్యం తో పాటు శారీరక మానసిక దృఢత్వం



**వికారాబాద్: మే 18 ( వుదయం జిల్లా ప్రతినిధి)**
జిల్లా యువజన క్రీడాధికారి మహమ్మద్ సత్తార్.వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం తో పాటు మానసికంగా, శరీరకంగా దృడంగా ఉంటారని యువజన క్రీడా అధికారి మహమ్మద్ సత్తార్ తెలిపారు.సోమవారము 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాల సందర్భంగా.. జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్ నుండి ఎన్నెపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియలను దృఢత్వాన్ని పరీక్షించే ఒక గొప్ప క్రీడాంశమని తెలిపారు .స్ట్రాటజీ, వేగం, ఎనర్జీని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు మనకు చాలా ఉపయోగపడతాయని , క్రమశిక్షణ, ఓర్పును పెంపొందుతాయాన్నారు.గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాకుండా,మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు .ఈ రన్ లో వివిధ శాఖల కు చెందిన జిల్లా స్థాయి అధికారులు,యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్ పి ఇ టి లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బొంరాస్ పేట్ పెద్ద చెరువులో గుర్తు తెలియని మృత దేహం



వికారాబాద్: మే 18(వుదయం బొంరాస్ పేట్ ప్రతినిధి)బొంరాస్ పేట్: బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువులో సుమారు 60-65 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యమైనట్టు స్థానిక ఎస్సై బాల వెంకట రమణ తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మృతుడు మధ్యస్థ శరీరాకృతి కలిగి ఉండి, తెలుపు/బూడిద రంగు జుట్టు మరియు గడ్డం కలిగి ఉన్నాడన్నాడు. మృతుడు లైట్ కలర్ చెక్స్ షర్ట్ ధరించి ఉన్నాడని,పై మృతుడిని ఎవరైనా గుర్తించిన లేదా అతని వివరాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం లేదా ఆచూకీ ఉన్నా వెంటనే ఎస్.ఐ., బొంరాస్పేట్ పోలీస్ స్టేషన్ సెల్ నెం: 8712670047 సి.ఐ., కొడంగల్సెల్ నెం: 8712670045 సెల్ ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.ఇచ్చే సమాచారం ద్వారా మృతుడి గుర్తింపుకు మరియు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడానికి సహాయపడుతుందని ఎస్సై తెలిపారు

# మల్లికార్జున న్యూరో హాస్పిటల్ను అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ మే 18 (వుదయం ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలో ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చే దిశగా మరో ముందడుగు పడింది. నూతనంగా నిర్మించిన మల్లికార్జున న్యూరో హాస్పిటల్ ప్రారంభోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. పుల్లారెడ్డి హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటైన ఈ ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వయంగా రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.వేద మంత్రోచ్చారణల నడుమ, మంగళ వాయిద్యాలతో ఆసుపత్రి ప్రాంగణం సందడిగా మారింది. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హాస్పిటల్లోని అత్యాధునిక వైద్య పరికరాలను, వసతులను పరిశీలించారు. “ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో కార్పొరేట్ స్థాయి న్యూరో వైద్యం అందించాలన్నదే ఈ హాస్పిటల్ లక్ష్యం. ఇది నాగర్కర్నూల్ వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది” అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు, కౌన్సిలర్లు నిజాం, కూచుకుళ్ల సింధు, మాధవి రాజు, కె.సునీత గౌడ్, పద్మమ్మ, శ్రీనివాసులు, పి.రాజేశ్వరి, ప్రముఖ వైద్యులు, స్థానిక నాయకులు, వందలాది మంది అభిమానులు, ప్రజలు పాల్గొని నూతన ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# సన్న రకం వరి ధాన్యాన్ని పండించేలా రైతులను చైతన్యం చేయాలి: కలెక్టర్ కే. హైమావతి



**మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యపు కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని: కలెక్టర్ ఆదేశం**

**సిద్దిపేట, మే 18 (వుదయం బ్యూరో)** జిల్లాలోని రా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించి ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని దించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈసారి రబీ సీజన్లో వాతావరణం అనుకూలించి తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. అందులో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుందని పేర్కొన్నారు. ఇప్పటికే 1 లక్షా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, రేపట్లోగా మరొక 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని స్పష్టం చేశారు.గ్రామాల వారీగా, రైస్ మిల్లుల వారీగా ధాన్యాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రా రైస్ మిల్లర్లు తమ మిల్లులలో 40 శాతం కెపాసిటీతో మొత్తం 1 లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.రానున్న ఖరీఫ్ సీజన్లో జిల్లాలో అధిక శాతం సన్న రకం వరి ధాన్యాన్ని రైతులతో పండించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులను మోటివేట్ చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. మిల్లర్లు సైతం రైతులకు సన్న రకం వరి సాగుపై అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యపు కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ మరియు రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# నేడు 'కెరీర్ & స్కిల్ డెవలప్మెంట్' ప్రోగ్రామ్



**క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**

**సిద్దిపేట, మే 18 (వుదయం బ్యూరో)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యం లో సిద్దిపేటలో సోమవారం 'ఫిట్ & యాక్టివ్ తెలంగాణ' మారథాన్ రన్ ఘనంగా నిర్వహించబడింది. ఉదయం 7:00 గంటలకు స్థానిక డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమైన ఈ మారథాన్ ఓల్డ్ బస్ స్టాండ్ వరకు కొనసాగింది. జిల్లా యువత, క్రీడాకారులను శారీరక దృఢత్వం వైపు ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ పరుగులో దాదాపు 350 మంది క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి జి. శ్రీనివాసరెడ్డి, వివిధ క్రీడా సంఘాల సెక్రటరీలు, సీనియర్ క్రీడాకారులు , మరియు పీడీలు పాల్గొని క్రీడాకారుల్లో జోష్ నింపారు.ఈ మారథాన్లో భాగంగానే మంగళవారం (మే 19) ఉదయం 11:00 గంటలకు సిద్దిపేట లోని స్టేడియం గ్రౌండ్స్ నందు క్రీడాకారుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా "కెరీర్ & స్కిల్ డెవలప్మెంట్" ప్రోగ్రామ్ను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి తెలిపారు.జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ యువకులు అందరూ ఈ ఉచిత కెరీర్ గైడెన్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, నిపుణుల సూచనలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని.. తద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని DYSO జి. శ్రీనివాసరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# ఘనంగా నాగర్కర్నూల్ జిల్లా సర్వోదయ మండల్ మహాసభలు నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక.



**రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై గిరి ప్రసాద్.**
**కల్వకుర్తి మే 18 (వు దయం)**

కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో నాగర్కర్నూల్ జిల్లా సర్వోదయ మండల్ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ మహాసభల అనంతరం, తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ అధ్యక్ష,కార్యదర్శులు ఆర్. శంకర్ నాయక్, వై. గిరిప్రసాద్ ల సమక్షంలో నాగర్కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని, అలాగే జిల్లా మహిళా, యువజన సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.1. సర్వోదయ మండల్ జిల్లా నూతన కమిటీజిల్లా సర్వోదయ మండల్ నూతన అధ్యక్షుడిగా H.నవీన్, ప్రధాన కార్యదర్శిగా A.వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇతర కార్యవర్గ సభ్యులు గా జిల్లా ప్రతినిధి గా జూపల్లి రాములుఉపాధ్యక్షులు గా శివశంకర్, చిన్న స్వామి ని ,సహాయ కార్యదర్శులు గా బి. నాగయ్య, ఎన్. రాముయాదవ్, కోశాధికారి గా జగపతి కార్యవర్గ సభ్యులు గా గోపి, పాండయ్య (వీరితో పాటు మరో ఇద్దరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది).సర్వోదయ మండల్ మహిళా సంఘం జిల్లా కమిటీమహిళా విభాగం బలోపేతానికి గానూ ప్రత్యేక కమిటీని ఎన్నుకున్నారు.* జిల్లా అధ్యక్షురాలు:ప్రవీణ* ఉపాధ్యక్షురాలు:శశికళ* కార్యదర్శి: రాణి* సహాయ కార్యదర్శి: శివానిసర్వోదయ మండల్ యువజన సంఘం జిల్లా కమిటీయువతను సర్వోదయ ఉద్యమం వైపు నడిపించేందుకు యువజన కమిటీని ప్రకటించారు.
* జిల్లా అధ్యక్షులు: శ్రీనివాసులు* జిల్లా కార్యదర్శి: ఎన్. వెంకటేష్మహాసభలో ముఖ్య తీర్మానాలు: భూదాన్ భూముల రక్షణే ధ్యేయం
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాగర్కర్నూల్ జిల్లా సర్వోదయ మండల్ కమిటీ ప్రతినిధులు జిల్లాలోని భూదాన్ భూములపై పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. గాంధేయవాద ఆశయాలకు అన

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



**దామరగిద్ద మే18 (వుదయం ప్రతినిధి)**
విద్యార్థులుఉన్నతలక్ష్యంతో చదివితే జీవితంలో స్థిరపడతారని నారాయణపేట కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం దామరగిద్ద మండల పరిధిలోని విట్లాపూర్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో సాధించడంతో ప్రశంస పత్రం విద్యార్థిని బి శైలజ, అక్షిత లను అభినందించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధనలు చేపడుతూ మె రుగైన ఫలితాలు సాధిస్తున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ప్రధానోపాధ్యాయులు జి నాగిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఆశన్న సత్యనారాయణ రెడ్డి జగదీష్ వెంకటేశ్వర్లు పిడి వేణుగోపాల్ పాల్గొన్నారు. విద్యార్థులను అభినందించిన ప్రజాప్రతినిధులు....పదో తరగతిలో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన బి శైలజ, ఎల్ అక్షిత కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం నగదు అందుకోవడంతో విట్లాపూర్ సర్పంచ్ హనుమంతు, ఉప సర్పంచ్ వీరమని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ వెంకటమ్మ అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ముందుకు సాగని వరి ధాన్యం కొనుగోళ్లు



**కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం**
**బస్తాకు 42 నుంచి 43 కిలోలు**
**అధికారులు చెప్పిన వినం**
**కేంద్రాల వద్ద ధాన్యం నిలువలు**
**వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం**
**చేసేదేమీ లేక రైతు దిగాలు**

**యాలాల మే 18( వుదయం ప్రతినిధి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాలు చేయక ధాన్యం కొనుగోలు ముందుకు సాగడం లేదు. యాలాల మండలంలో ఐకెపి,8 డీసీఎంఎస్,5. పిఎసిఎస్,3. ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు. కేంద్రాలు ప్రారంభించి 10, 15 రోజులవుతున్న నేటికీ ధాన్యం కేంద్రాలలో కురుకుపోయింది. కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలు ముందుకు సాగడం లేదని విమర్శలు ఉన్నాయి. వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతు వద్ద నుండి బస్తాకు 41 కిలో కు బదులుగా 43 కిలోలు తూకం చేస్తామని డిమాండ్ చేస్తున్నారు. 41 కి బదులుగా 43 కిలోలు తూకం చేస్తే ఒప్పుకునేది లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. అధికారులు చెప్పిన వినేది లేదని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తేల్చి చెప్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్ని నిల్వ ఉండకుండా తూకాలు చేసి వెంటనే మిల్లులకు చేరవేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలు అమలు చేయకుండా నిర్వాహకులు తమకు ఇష్టం వచ్చినట్లు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ మండలంలో సుడిగాలి పర్యటన చేస్తూనే ఉన్నారు. అయినా కేంద్రాల నిర్వాహకులు నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక అధికారులు కేంద్రాలను పరిశీలించి ధాన్యం నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల వద్ద అధికారులు పర్యవేక్షణ లేక ధాన్యం కొనుగోలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఆదివారం కురిసిన అకాల వర్షానికి కమలల్ పూర్, యాలాల, బెన్నూరు తదితర గ్రామాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు ధాన్యం ఆరవేటకు అనేక ఇబ్బందులకు గురయ్యారు. నాలుగైదు నెలలుగా కష్టపడి పండించిన పంట తడిసిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. దీంతో ఏమి చేయక రైతులు దిగాలు చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరికొనుగోలు ప్రారంభించే విధంగా చూడాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# భద్రతా ప్రమాణాలతో పాఠశాల భవనాలు నిర్మించాలి



**గ్రామీణ విద్యార్థులకు**
**అంతర్జాతీయ స్థాయి**
**విద్యా సౌకర్యాలు,**
**నాణ్యమైన విద్యతో పాటు**
**మెరుగైన వసతి కల్పన**
**ప్రభుత్వ లక్ష్యం,**
**జిల్లా కలెక్టర్ హేమంత**
**కేశవ్ పాటీల్,**
**నాగర్ కర్నూల్ మే 18**
**(వుదయం ప్రతినిధి)**

నియోజకవర్గ పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణంలో తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలలు, భోజనశాల, పారిశుధ్య సదుపాయాలు తదితర అంశాలను నిశితంగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యా సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులు కూడా నగర స్థాయి విద్యా అవకాశాలను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణ పనులను అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నిర్మాణ పనుల పారదర్శకత కోసం పనుల ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.పాఠశాల భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి గది విద్యార్థులకు అనుకూలంగా, సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించాలని, ముఖ్యంగా హాస్టల్ గదులు, తాగునీటి వసతి, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థుల తరగతుల నిర్వహణకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భద్రతా, ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాలు లెని సమ సమాజ స్థాపన ప్రజానాట్యమండలి లక్ష్యం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్




**సిపిఐ నేతలు ఎం బాల నరసింహ**
**ఎస్ఎండీ ఫయాజ్**
**నాగర్ కర్నూల్ మే 18**
**(వుదయం ప్రతినిధి)**

అంతరాలు లేని సమసమాజ స్థాపన తెలంగాణ ప్రజానాట్యమండలి లక్ష్యమని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తెలిపారు సోమవారంజిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నాలుగో మహాసభలు ఘనంగా ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 1943 మే 25న పురుడు పోసుకున్న ప్రజానాట్యమండలి మన దేశ స్వాతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని నైజాం నవాబుకు గోరి కట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ఇలా అనేక చారిత్రాత్మక పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించిందన్నారు మూఢనమ్మకాలు వివక్షత మతోన్మాదం కులం మాదం ప్రాంతలకు చరమగీతం పాడాలని నిత్యం చైతన్య పాటాలను ప్రజలకు నేర్పిన గొప్ప చరిత్ర ప్రజానాట్యమండలి అన్నారు ఎందరో మహా మహులు రాజకీయ రంగంలో దేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ సినీ రంగంలో అనేక మహామహులను అందించింది ప్రజానాట్యమండలి అన్నారు నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకుందాం.కానీ నేటికీ కళాకారుల సమస్యలు నెరవేర లేదన్నారు రాష్ట్రంలో అనేకమంది పేద కళాకారులు కష్టంగా ఉందన్నారు హాస్టల్లో ఉన్న పేద కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఆదుకోవాలని ప్రజా నాట్యమండలి మహాసభ డిమాండ్ చేస్తుందన్నారు అంతరించిపోతున్న ప్రజా కళలు గ్రామీణ సాహిత్యాన్ని బ్రతికించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారు తెలియజేశారు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కన్నీరు మల్లేష్ పెబ్బేటి విజయుడు జిల్లా నాయకత్వం కృషి చేయాలన్నారు ఈనెల 25న హైదరాబాద్ నగరంలో జరిగే రాష్ట్ర ప్రజానాట్యమండలి 4వ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్ర సీనియర్ నాయకులుటి నరసింహ వంగ గోపాల్ వాసు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ వి రవీందర్ సలేశ్వరం చందు యాదగిరి కేశవులు గీత సిపిఐ నాగర్కర్నూల్ పట్టణ నాయకులు కొత్త రామస్వామి లింగేశ్వర శ్రీనివాస్ సురేష్ ఉషాన్న గౌడ్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# డ్వాక్రా మహిళల ఆరోగ్య రక్షణ కోసమే "హెల్త్ మిషన్-100"



**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**
**సంగారెడ్డివుదయం**

తెలంగాణలోని డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) మహిళల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "హెల్త్ మిషన్100" (100 రోజుల ఆరోగ్య మిషన్) అనే బృహత్తర కార్యక్రమం ద్వారా ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తుందని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా గ్రామణాభివృద్ధి శాఖ, కంది మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లో కంది గ్రామ పిహెచ్సి లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో సాధారణంగా వచ్చే బిపి, సుగర్, థైరాయిడ్, రక్త హీనత వంటి 30 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతీ మహిళ కు క్యూఆర్ కోడ్ తో కూడిన "డిజిటల్ హెల్త్ కార్డ్" రూపొందించి ప్రభుత్వ పోర్టల్ లో భద్రపరుస్తారని వివరించారు. దీనివల్ల భవిష్యత్తు లో ఏ ఆసుపత్రికి వెళ్ళిన వారి పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలకు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమం లో కంది గ్రామ సర్పంచ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ ఖాన్, వార్డు సభ్యులు, అధికారులు

# బుధేర గ్రామంలో ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



**మునిపల్లి వుదయం**

మునిపల్లి మండలంలోని బుధేర గ్రామంలో శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరబాద్ మాజీ ఎంపీ బి బి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా బసవేశ్వరుల సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, నీతి, మానవతా విలువల కోసం బసవేశ్వరులు చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింహులు, సంగారెడ్డి నియోజకవర్గ సెక్రెటరీ పట్లోల్ల శివకుమార్, సదాశివపేట తాలూకా అధ్యక్షుడు పట్లోళ్ల నాగేశ్వర్ పాటిల్‌తో పాటు సమాజం సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సాగగా, బసవేశ్వరుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తిరుమల గంగాధర్ ని సన్మానించిన కొంతం రాజం

**కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి)** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన తిరుమల గంగాధర్ ని మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వారి ఇంటికి వెళ్లగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేసిన కొంతం రాజం

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...




**పలు సమస్యలపై వినతుల స్వీకరణ...**
**జిల్లా స్థానిక సంస్థల అదనపు**
**కలెక్టర్ బి రాజ గౌడ్**
**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 81**

**జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి)** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణి కి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 18 5 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 81 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం తెలంగాణ టూరిజం వారి టూరిస్ట్ గైడ్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు

# తోటి రిపోర్టర్ జ్ఞాపకార్థం ఐజేయూ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...



**మెట్ పల్లి మే 18 (వుదయం విలేఖరి)** తోటి రిపోర్టర్ మిత్రుడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రింట్ మీడియా సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ మంచివాడు మనలో ఒకడు సాటి జర్నలిస్టును కోల్పోవడం చాలా బాధాకరం.
అని అన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని వేడుకుంటున్నామన్నారు మన మధ్యలో ఉన్నవాడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అప్రోచ్ సంయుక్త కార్యదర్శి పింజరీ శివకుమార్ కార్యవర్గ సభ్యులు కుర్ర రాజేందర్ మహేందర్ హైమద్ పట్టణ కౌన్సిలర్లు నరేష్ ఖాజా అజీమ్ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 5కే మారథన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్




**జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల స్వామి వివేకానంద స్టేడియం నుండి 5కే మారథాన్ ను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజు యోగ సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి మనిషి జీవితంలో యోగ వాకింగ్ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని నేటి విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించారు గ్రామీణ నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో క్రీడల క్రీడా మైదానాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ అరవ లక్ష్మీరాజు డి వై ఎస్ ఓ రవి బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్వార్ నగర్ షాదీఖానా ఎప్పటికీ పూర్తచేస్తారు?




**70 లక్షల నిధుల మంజూరు.. నత్తనడకన సాగుతున్న పనులు...**
**పేద ముస్లిం కుటుంబాలకు త్వరగా అందుబాటులోకి తేవాలి...**
**ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన మహమ్మద్ ఆరిఫ్**

**కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి)** కోరుట్ల పట్టణ సర్వార్ నగర్ లో నిర్మాణంలో ఉన్న షాదీఖానా (వివాహ కమ్యూనిటీ భవనం) పనులను వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సామాజిక కార్యకర్త ఆర్టీఐ కార్యకర్త మహమ్మద్ ఆరిఫ్ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కు వినతిపత్రం సమర్పించారు 70 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ షాదీఖానా నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో నివసించే పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు వివాహాలు మతపరమైన కార్యక్రమాలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా షాదీఖానా నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు కానీ పనులు ప్రారంభమై చాలా కాలం గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడం విచారకరమన్నారు ప్రస్తుతం పేద కుటుంబాలు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో వివాహాలు నిర్వహించేందుకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు ఒక్క వివాహ కార్యక్రమానికి కనీసం 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు వ్యయం అవుతుండటంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు షాదీఖానా పూర్తయితే అలాంటి కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తుందన్నారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతం చేసి షాదీఖానాను త్వరితగతిన పూర్తి చేయాలని మహమ్మద్ ఆరిఫ్ ఆర్డీవోను కోరారు ప్రజలకు ఉపయోగపడే షాదిఖాన భవనం సంవత్సరాల పాటు అసంపూర్తిగా ఉండకూడదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు అలాగే పట్టణ ప్రజలు కూడా షాదీఖానా పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ లో రజతం సాధించిన అయేషా...




**కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఈ నెల 15, 16, 17, 18 తేదీలలో నిర్వహించిన 16వ జాతీయ స్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ లో 24కేజీల విభాగంలో కోరుట్ల పట్టణానికి చెందిన అయేషా మారియం పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత (వెండి) పథకం సాధించడం జరిగింది అయేషా జాతీయ స్థాయిలో పాల్గొన మొదటిసారే అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఏళ్ల అనుభవజ్ఞులైన ప్రత్యర్థులతో పోరాడి ఒక్క పాయింట్ తో స్వర్ణం చేజారిన రజతం (వెండి) సాధించడం గొప్పగా ఉందని మాస్టర్ తైక్వాండోక్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు నేషనల్ కోచ్ నేషనల్ రిఫరీ నావనంది రమేష్ తెలిపారు ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ మా వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రతి రోజూ కఠిన సాధన చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటున్నారు ప్రతి సంవత్సరం ఒక్కో మెట్టు ఎదుగుతూ గతంలో కేవలం బ్రాంజ్ పతకాలకే పరిమితమైన స్థితి నుంచి ఈసారి 3 బంగారు 2 రజత పతకాలు సాధించడం ఎంతో గర్వకారణం అని ఇది మాస్టర్ తైక్వాండో క్లబ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని తెలిపారు ఈ విజయంతో అకాడమీ పేరు జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి చేరిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జి సంతోష్ కుమార్ గంగారావు ఎలుగందుల అజయ్ ఎండీ యాసిన్ తదితరులు పాల్గొని ప్లేయర్స్ ను అభినందించారు

# గ్రీవెన్స్ డే...



**పలు ఫిర్యాదుల పరిశీలన...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్**
**అశోక్ కుమార్**

**జగిత్యాల మే 18(వుదయం ప్రతినిధి)** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా తేదీ 18 5 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి.
వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు

# 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి)** కోరుట్ల మండలం సంగెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు దగ్ధమై గౌడ సంఘానికి చెందిన రాజేష్ నాగులపేట సర్పంచ్ కేతిరెడ్డి గంగాజల భాస్కర్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు అలాగే ఇట్టి అగ్ని ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మార్వో ఎక్సైజ్ అధికారులు కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు గౌడ సంఘ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...

**పలు సమస్యలపై**
**వినతుల స్వీకరణ...**
**రెవెన్యూ డివిజన్ అధికారి**
**యల్ జీవాకర్ రెడ్డి**

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 16
కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి ఆర్థిక పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను రెవెన్యూ డివిజన్ అధికారి యల్ దివాకర్ రెడ్డి ఆదేశించారు సోమవారం కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి యల్ జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజా సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సా ను కూ లం గా వ్యవహరించడంతోపాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 18 5 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారుబ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు రాగా అందులో (రెవెన్యూ9, గృహ నిర్మాణ శాఖ3, మున్సిపల్ శాఖ 2, పంచాయతిరాజ్2 ) వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఇట్టి ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట 30 నిమిషాల వరకు జరుగునన్నారు ఇట్టి కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు డి ఎల్ పి ఓ డివై డి ఎం హెచ్ ఓ ఏడిఏ డిఈ (విద్యుత్) సిడిపిఓ తహసిల్దార్ డిఇ (ఆర్ అండ్ బి) డిఈఈ (ఆర్ డబ్ల్యు ఎస్) డిఇ (హౌసింగ్) ఏ ఎస్ సి డి ఓ ఏబిసిడిఓ ఏటిడిఓ పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కే నరేష్ డిపిఆర్ఓ (పిఆర్) కే ధనలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమల గంగాధర్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు...



కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా నియామకమైన తిరుమల గంగాధర్ ని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనపర్తి సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు

